# నిందితులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవాలి:డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులలో నిందితులకు శిక్ష పడేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ కె.సృజన ఆదేశాల మేరకు డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి, మల్దకల్, కోదండపురం, గద్వాల స్టేషన్‌లకు సంబంధించిన 7 పోక్సో కేసులలో కోర్టు ట్రయల్స్ ఉన్న సందర్భంగా బాధితులకు, సాక్షులకు కోర్టు ట్రయల్స్ సమయంలో తెలియజేయాల్సిన వివరాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి బ్రీఫింగ్ చేయడం జరిగింది అందులో భాగంగా బాధితులకు స్టేట్‌మెంట్ రికార్డును చదివి వినిపించంతోపాటు ముద్దాయిల వివరాల గురించి తెలియజేశారు.అలాగే బాధితులను లేదా సాక్షులను నిందితులు ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తున్నారా, ప్రలోభాలకు గురి చేస్తున్నా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు లేదా సాక్షులను ఎవరైనా నిందితులు ఒత్తిడికి, ప్రలోభాలకు గురి చేస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. సాక్షులు ఎవరూ కూడా ఎలాంటి ఆందోళన చెందకుండా మేజిస్ట్రేట్ ముందు జరిగిన విషయాలను, చూసిన విషయాలను తెలియజేయాలని, డీఎస్పీ వివరించారు. కార్యక్రమంలో మల్దకల్, కెటిదొడ్డి, కోదండపూర్ ఎస్సైలు ఆర్. శేఖర్, వెంకటేష్, వెంకటస్వామి, కోర్టు లైసన్స్ అధికారి ఎస్సై రశీద్, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.



నిందితులతో మాట్లాడుతున్న డీఎస్పీ

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## కొనగట్టుపల్లికి రూ.కోటి నజరానా..

**రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్, కార్యదర్శి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** కొనగట్టుపల్లి గ్రామపంచాయతీకి రూపాయలు కోటి నజరానా అందింది. ఈమేరకు ఢిల్లీలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సామాజిక భద్రతలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుతోపాటు రూ.కోటి నజరానా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ చేతులమీదుగా అదనపు కలెక్టర్ సీతారామారావు, సర్పంచ్ మానసాబసిరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రవినాయక్ బృందాన్ని అభినందించారు. కొనగట్టుపల్లిని ఆదర్శంగా తీసుకొని మిగతా పంచాయతీలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయి లో అవార్డు రావడంతో తన జన్మధన్య మైం దని సర్పంచ్ తెలిపారు. గ్రామస్తులు, మండల, జిల్లా అధికారుల కృషితే సమిష్టి సహకారంతోనే ఇది సాధ్యమైనదన్నారు. కార్యక్రమంలో డీపీవో వెంకటేశ్వర్లు ఉన్నారు.



రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న దృశ్యం

## ప్రజావాణి అర్జీలు తక్షణమే పరిష్కరించాలి..

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం దాకవరా దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు మొత్తం 52 దరఖాస్తులను స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి వెంటరు పరిష్కరించాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, జిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులు,తహసిల్దార్‌లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ద్వారా 147 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ఆసరా పెన్షన్‌కు సంబంధించి 13 భూ సమస్యలపై 14, రెండు పకడల గదులకు సంబంధించి 105 దరఖాస్తులు, ఇతర సమస్యలపై 15 వచ్చాయని, ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మీ సేవలో సక్సేషన్ కింద దరఖస్తు చేసుకోవాలని దరఖాస్తుదారుడికి వివరించారు. పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించి ఆయా మండలాల తహసిల్దార్‌లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆర్డీఓ రాములు,ఏఓ యాదగిరి, సూపరింటెండెంట్ రాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

## ఎస్‌బీ డీఎస్పీ ఆదినారాయణ బదిలీ..

**– సన్మానించి వీడ్కోలు పలికిన ఎస్పీ నరసింహా, అధికారులు**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఆదినారాయణ జిల్లా నుంచి హైదరాబాద్ డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ అయినట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో డీఎస్పీని ఎస్పీ శాలువాతో సన్మానించారు. మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి మరింత పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఆయన జిల్లాకు ఎన్నో సేవలు చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీలు మహేశ్,జీవీ రమణారెడ్డి,లక్ష్మణ్,శ్రీనివాసులు పాల్గొన్నారు.



డీఎస్పీని సన్మానిస్తున్న ఎస్పీ నరసింహా

## జాతీయ స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించిన సరస్వతి పాఠశాల విద్యార్థులు

**గోల్డ్‌మెడల్, మెమెంటో అవార్డును అందజేసిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ**

**ఇటిక్యాల,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎండి సోహెల్ ఫారుఖ్, అక్షిత్, విద్యార్థులు జాతీయ స్థాయిలో 1,5వ ర్యాంకులకు గోల్డ్ మెల్ సాధించినట్లు కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 16వ తేదీన ఆదివారం హైదరాబాద్‌లోని రవింద్రభారతి ఆడిటోరియంలో విద్యార్థులకు సూచిర్ ఇండియా, సివి రామన్‌యంగ్ జీనియస్ అవార్డులను సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ, అడవి సేస్ మేజర్ ఫిలి యాక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఎండి సోహెల్ ఫారుఖ్ పాఠశాలలో ఆరవ తరగతి విద్యనభ్యసిస్తుండగా సుచిర్ ఇండియా ఫౌండేషన్ సివి రామన్ ఒలంపియాడ్ జాతీయ స్థాయిలో మొదటిస్థానం సొంతం చేసుకోగా ఆ విద్యార్థికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ చేతులమీదుగా గోల్డ్‌మెడల్, 5 వేల రూపాయల నజరానా, ప్రశంసా పత్రం, మెమెంటోను అందుకున్నారు. అలాగే అక్షిత్ పదవ తరగతి విద్యార్థి జాతీయ స్థాయిలో ఐదవ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో విద్యార్థులు ఎంపిక కావడంతో పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూచిర్ ఇండియా టాలెంట్ టెస్టులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని వారికి విజ్ఞానం తోడవుతుందని ప్రతి విద్యార్థి జాతీయస్థాయిలో మెడల్స్ సాధించాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్‌రావు, వైస్ ప్రిన్సిపల్ నందిని, సంధ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



గోల్డ్‌మెడల్ బహూకరిస్తున్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ



మెమెంటోతో బహూకరిస్తున్న సుచిర్ ఇండియా, ఒలంపియాడ్ ప్రతినిధులు

# ప్రజల్లోనే.. ప్రజలతోనే..!

- ఓటర్లకు దగ్గరవుతున్న రాజకీయ పార్టీలు
- కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర
- నిరుద్యోగ మార్చ్ నిర్వహణకు సిద్ధమవుతున్న బీజేపీ
- ఆత్మీయ సమ్మేళనాలతో బీఆర్ఎస్ బిజీబిజీ..
- మరో వైపు ముందస్తు ఎన్నికలొస్తాయంటూ ఊహాగానాలు
- పాలమూరులో రాజకీయ వేడి

**పాలమూరులో ఎన్నికలకు ముందే రాజకీయ వేడి రాజుకుంటున్నది. ఎవరికి వారు తమదైన రీతిలో ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రధాన పార్టీలన్నీ ఎప్పటికప్పుడు అలర్ట్‌గా ఉంటూ పల్లెల్లో పర్యటిస్తూ జనాల్లో ఉండేలా చూసుకుంటున్నారు. విపక్షాలు ఏదో రకంగా అధికార పక్షంపై నిరసనలు, ఆందోళనలు చేస్తూ అవినీతి అక్రమాలు అంటూ ముందుకుసాగుతున్నారు. కాంగ్రెస్ శ్రేణులు జోడో యాత్ర, రైతు రుణమాఫీపై దరఖాస్తుల ఉద్యమం నిర్వహిస్తుండగా బీజేపీ శ్రేణులు ఈనెల 21న నిరుద్యోగ మార్చ్‌ను తలపెట్టారు. ఇదిలా ఉండగా అధికార పక్షం మాత్రం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం పల్లెల్లో ఉంటున్నారు.**

*- మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 17,ప్రభాతవార్త*

పాలమూరులో రాజకీయాలు తారా స్థాయికి చేరుకుంటున్నాయి. పల్లెల్లోనూ ఎన్నికల హడావుడి కనిపిస్తున్నది. అన్ని ప్రధాన పార్టీల నేతలు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. గతంలో తమ పార్టీలు చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ పర్యటన సాగిస్తున్నారు. ఎన్నికలకు ముందే నేతల హడావుడి పెరగడంతో ఒకరిపై ఒకరు వ్యక్తిగతంగానూ విమర్శలు చేసుకుంటున్నారు. ఈసారి ఎలాగైనా గెలిచి అధికారంలోకి రావాలంటూ ప్రధాన పార్టీల నుంచి రాష్ట్ర కార్యవర్గాలకు ఆదేశాలు రావడంతో జిల్లా స్థాయిలోనూ ఈమేరకు కసరత్తు మొదలుపెట్టారు.

**బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు..**

బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. అన్ని కుల,మత,వర్గ ప్రాంతాల కార్యకర్తలు, ముఖ్య నాయకులతో సమ్మేళనాలు నిర్వహిస్తూ వారిని దగ్గర చేసుకుంటున్నారు. సమావేశాల్లో ప్రభుత్వ పథకాలు, అమలు చేస్తున్న తీరు, ఇప్పటికే జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రసంగాలు చేస్తున్నారు. మహబూబ్‌నగర్‌లో ఎక్సైజ్,పర్యాటక మంత్రి డా.వీ శ్రీనివాస్‌గౌడ్, జడ్చర్లలో ఎమ్మెల్యే డా.లక్ష్మారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మండలాల్లో విస్తృతంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. వేలాది మంది కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులతో సమావేశాలు నిర్వహించి సహపంక్తి భోజనాలు వడ్డిస్తూ ఆత్మీయ పలకరింపులతో ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని గ్రామాల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచిస్తున్నారు. కార్యకర్తల కుటుంబాలతో మొదటిసారిగా సమావేశాలు ఏర్పాటు చేయడంతో వారిలో నూతన ఉత్సాహం నెలకొన్నది.

**బీజేపీ నిరుద్యోగ మార్చ్..**

బీజేపీ నేతలు ఎప్పటికప్పుడు బీఆర్ఎస్‌పై నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఈక్రమంలో టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఉన్నారంటూ బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తుండగా బీజేపీ నేతలు మాత్రం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ లీకేజీల వెనకాల ఉన్నాడంటూ ప్రచారం చేస్తున్నారు. ఇందులోభాగంగా ఈనెల21న నిరుద్యోగుల మార్చ్ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో యువతను సమీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ కూడా పాలమూరుకు రానున్నట్లు జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి తెలిపారు. యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారంటూ ఆరోపిస్తున్నారు.

**కాంగ్రెస్ నేతలు జోడో యాత్ర..**

కాంగ్రెస్ పార్టీ యువ అధినేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని ఇటీవల కేంద్రం రద్దు చేయడంతో ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. దీనికి తోడు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పథకాలు, ఇప్పటికే పార్టీ ఎజెండాను ప్రజల్లో ఉంచుతూ జోడో యాత్రతో సాగిపోతున్నారు. రూ.2లక్షలు ఏకకాలంలో రుణమాఫీ, రూ.5లక్షల ఆరోగ్య శ్రీ లాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి ముందుకుసాగుతున్నారు. ఏదీఏమైనా అధికార పార్టీ నేతలు మాత్రం వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రారంభిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ ధీమాగా ఉంటున్నారు. నిత్యం ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అధికార పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే పనిలో ఉంటున్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ (ఫైల్)



జోడో యాత్రలో కాంగ్రెస్ నేతలు (ఫైల్)



నిరసన దీక్ష చేపడుతున్న బీజేపీ శ్రేణులు (ఫైల్)

# ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట..

- గురుకుల విద్యార్థిపై ఏడాదికి రూ.1.25లక్షలు
- పేద ముస్లింలకు గృహలక్ష్మి పథకంతో రూ.3లక్షలు
- ముస్లింలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిరుపేదల ముస్లింలకు రంజాన్ తోఫా కార్యక్రమంలో భాగంగా మస్జీద్ ఏ మహాపూజ్ బిన్ మహాపూజ్ మస్జీద్ ఆవరణలో ఆర్డీఓ నాగలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రంజాన్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా ముస్లింలు పేదలుగానే మిగిలిపోయారని, కేవలం గత పాలకులు ఓట్ల కోసం తప్ప ముస్లింలను అభివృద్ధి చేద్దామనే ఆలోచనలు లేకుండా పాలించారని, మెకానిక్ షాప్‌లలో వర్కర్లుగా, హోటల్స్‌లో కూలీలు, పలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, ఇదంత గత పాలకుల నిర్లక్ష్యం వల్ల జరిగిందన్నారు. సమాజం విద్యా ద్వారానే బాగుపడుతుందన్న సంకల్పంతో ముస్లిం మైనార్టీల పేద పిల్లలను గురుకుల పాఠశాలల ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఏడాదికి ఒక్క విద్యార్థిపై రూ.1.25లక్షల ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. నేడు ఎందరో విద్యార్థులు గురుకుల పాఠశాలలో చదువుకొని ఉద్యోగాలు సాధించారని, మరికొందరు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. నిరుపేద ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చే కొత్త పథకం గృహలక్ష్మి పథకంలో ముస్లిం కుటుంబానికి రూ.3లక్షల చొప్పున నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.

ముస్లింల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి ముస్లింలు ఎల్లప్పుడు అండగా అండాలని పిలుపునిచ్చారు. అనంతరం నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫాలను అందించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్ల ఈశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ముస్తాక్ అహ్మెద్, జిల్లా హజ్ హౌస్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మెద్, ముస్లిం సంఘాల బాధ్యులు మొహమ్మద్ జైనులాబిదన్, సయ్యద్ రఫియోద్దిన్, అబ్దుల్లాఖాన్, అబ్దుల్ హఖ్, మొహమ్మద్ ఖాజాఖాన్, ఇసాక్‌మియా, మొహమ్మద్ హామీద్‌ఖాన్, అబిద్ అలీ తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి




రంజాన్ తోఫాను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి..

**- మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ**

**- ప్రజావాణికి 15ఫిర్యాదులు**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పని చేస్తున్నదని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలోని సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 15ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల దృష్ట్యా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులతో ఎస్పీ ఫోన్‌లో మాట్లాడారు. సమస్యలు ఎప్పటికప్పుడు పర్కిరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించినా, నిర్లక్ష్యం చేసిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారులు సివిల్ వివాదాలు కోర్టులోనే పరిష్కరించుకోవాలని సూచించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా నింపారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ నరసింహ

# పేదింటి ఆడపడుచులకు అండగా కెసిఆర్ ప్రభుత్వం..

**అలంపూర్ నియోజకవర్గంలో చివరి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తాం**

**ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీఎంపి మంద**

**ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి,**

**జడ్పీ ఛైర్మన్ సరిత, ఎమ్మెల్యే అబ్రహాం**

**ఇటిక్యాల,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అలంపూర్ నియోజకవర్గంలో చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు పెండింగ్‌లో ఉన్న నెట్టెంపాడు ప్రాజెక్టు పనులు, చిన్నోనిపల్లి రిజర్వాయర్ పనులు, మల్లమ్మకుంట,జులకల్, వల్లూరు రిజర్వాయర్ల పనులకు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి నిధులు మంజూరు చేయించి పనులను సకాలంలో పూర్తిచేసే విధంగా అందరం కృషి చేస్తామని ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, జడ్పీ ఛైర్మన్ సరిత, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే అబ్రహాంలు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు 100 మందికి చెక్కులు మంజూరు కాగా వాటిని తహసిల్దార్ సుబ్రమణ్యం అధ్యక్షతన పంపిణీ కార్యక్రమానికి హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ కూడా రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, 24 గంటల పాటు ఉచిత కరెంటు, పింఛన్లు, తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ పాలనలో ఇవ్వడం జరుగుతుందని కానీ ప్రధాన మంత్రి నరెంద్రమోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఇలాంటి సంక్షేమ పథకాలు అదేవిధంగా మిగతా రాష్ట్రాలలో కూడా ప్రజలకు ఇలాంటి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వాలు అందించడం లేదన్నారు. అంతేకాక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి ప్రభుత్వంలో కొన్నాళ్ల పాటు ఎస్సీ, ఎస్టీలకే కళ్యాణలక్ష్మి పథకం అందేదని కొన్నాళ్ల తర్వాత అన్ని కులాలలోని పేదవారికి కూడా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచించి అన్ని వర్గాల వారికి అర్హులైన పేద వారందరికి ఈ పథకం అందించడం జరుగుతుందని గతంలో ఆడపిల్లలు పుడితే వివాహం జరిపించడానికి తల్లిదండ్రులకు భారంగా ఉండేదని కానీ ఇప్పుడు ఆడపిల్ల పుడితే వివాహం సమయంలో 1 లక్ష 116లు ప్రభుత్వం ఇస్తుందని తల్లిదండ్రులు ధైర్యంగా ఉంటున్నారని గుర్తు చేశారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంపై కక్ష సాధింపు చర్యలకు దిగి సిబిఐ, ఈడి ఐటి దాడులతో భయపెడుతుందని అలాగే పేపర్ లీకేజీలతో ప్రభుత్వంపై బురద జల్లుతుం దని కేంద్రం చేసే తాటాకు చప్పుళ్లకు తెలంగాణ రాష్ట్రంలో ఎవరు భయపడరని మండల పరిధిలో నాలుగేళ్లలో 232 కోట్ల 59 లక్షల రూపాయలతో సంక్షేమ పథకాలు, బిటి రోడ్లు, సిసి రోడ్లు, ఇతర పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే అబ్రహాం వివరించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డిని పలువురు నాయకులు శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనమంతురెడ్డి, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు శోభారాణి, అనిత, స్థానిక ఎంపిటిసి వెంకటేశ్వరమ్మ, మునగాల సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంద శ్రీనాథ్, డా. అజయ్, పరమేశ్వర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి,లక్ష్మినారాయణరెడ్డి,చంద్రహాస్‌రెడ్డి, వడ్డేపల్లి జడ్పీటిసి రాజు, గిడ్డారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, కురువ పల్లయ్య, సర్పంచ్‌లు రవిందర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుంకన్న, మధునాయుడు,ఈరన్న, ఎర్రన్న,నాయకులు వయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం



కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

## కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించి ఎంపిపి

**కోయిల్‌కొండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆచార్యపూర్ గ్రామంలో సోమవారం కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపిపి శశికళ భీంరెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టి. రాము అధ్యక్షత కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఒక్కరు కంటి వెలుగు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కంటి పరీక్షలు నిర్వహించుకుని ఉచిత అద్దాలను తీసుకోవాలని వారు ఈ సందర్భంగా సూచించారు. కంటి పరీక్షలు నిర్వహించుకుని ఉచిత అద్దాలను తీసుకోవాలని వారు ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కేంద్రాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్ బి. కృష్ణ, మండల వైస్ ఎంపిపి పారుపల్లి కృష్ణయ్య, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆచార్యపూర్ గ్రామ మాజీ సర్పంచ్‌లు నర్సింలు, మైబన్న, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్తయ్య యాదవ్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ విక్రయించరాదు..

**ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలి**

**మండల వ్యవసాయాధికారిని శ్రీలత**

**ధరూర్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రైతు వేదికలో ధరూర్ ఫెర్టిలైజర్ పెస్టిసైడ్,సీడ్స్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత హాజరయ్యారు. ఎరువులు విత్తనాలు పురుగు మందుల ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని అన్నారు. ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులను అమ్మాలని, డీలర్లు అందరు ఎమ్మార్పీ రేటుకంటే అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు. స్టాక్ రిజిస్టర్ బ్లాక్ బోర్డు క్రమం తప్పకుండా అప్డేట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ధరూర్ మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత, డీలర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారిణి

## ఐకెపి వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

**సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎస్.రమేష్**

**అమరచింత,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మహిళా సమాఖ్యలో పనిచేస్తున్న ఐకపి వీఓఏలకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్.రమేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకెపి వీఓఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో మహిళా సమాఖ్య భవనం ముందు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఐకెపి వీఓఏ లవు ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటి వరకు చర్చల పేరిట ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. చాలి చాలన వేతనాలతో పని చేస్తున్న ఐకేపీ సిబ్బందికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రేడింగ్ కు సంబంధం లేకుండా ప్రతి నెల వ్యక్తి గత ఖాతాలో డబ్బులు జమ చేయాలని ఐడీ కార్డులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పావని, రాధ, రంగన్న తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి వేడుకలు..

**జల్లాఘణపురం,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో సోమవారం మాజీ రాష్ట్రపతి, ఆచార్య సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం జడ్పీటీసీ సామ్యా నాయక్ మాట్లాడుతూ ఆచార్య సర్వేపల్లి రాధాకృష్ణ 1888 సెప్టెంబర్ 5వ తేదీన వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారని తెలిపారు. ఆయన తెలుగు వాడు కావడం మన తెలుగు వారికే గర్వించదగ్గ విషయమని వృత్తిరీత్యా ఉపాధ్యాయుడిగా, జర్నలిస్టుగా, రచయితగా, సేవలందిస్తూ భారత రాష్ట్రపతి ఉన్నత స్థానాన్ని పొందిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. విద్య పట్ల ఆయనకు ఉన్న అమితమైన ప్రేమ అందరు చదవాలి జ్ఞానం పెంపొందించుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, కమ్మరి గోపి, శ్రీకాంత్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

**మున్సిఫల్ చైర్‌పర్సెన్ వి.మంగమ్మ**

**అమరచింత,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అమరచింత మున్సిపల్ చైర్‌పర్సెన్ వి.మంగమ్మ నాగభూషణం గౌడ్ అన్నారు. సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో గాంధీ విగ్రహం శబరినాథ్ గౌడ్, అక్షయ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో స్వచ్ఛంద సేవా సంస్థలు అమరవీరుల జ్ఞాపకాలతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చడం దేవుడు ఇచ్చిన వరమని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు,ఆత్మకూర్ మార్కెట్ చైర్మెన్ ఎస్.ఎ.రాజు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీలన్‌గౌడ్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, అక్కల నరసింహ గౌడ్, నిర్వాహకులు కమలాకర్ గౌడ్, పురుషోత్తం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## డా.అంబుజా ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య శిబిరం..

**వీపనగండ్ల,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.అంబుజా ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నామని మండల వైద్యాధికారి డా. వంశీకృష్ణ తెలిపారు. వీపనగండ్ల, చిన్నంబావి మం డల ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆయన తెలిపారు. మానసిక తీవ్రతను బట్టి మానసిక ఒత్తిడి, మానసిక ఆందోళనచ తనలో తాను మాట్లాడుకోవడం, వంటి అనుమానిత లక్షణాలు ఉన్న వారు ఆసుపత్రికి వచ్చి ట్రీట్మెంట్ తీసుకోవాలని తెలిపారు. 19/04/2023 బుధవారం వీపనగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.అంబుజ సలహాలు సూచనలు తీసుకోవాలని తెలిపారు.



## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు..

**వీపనగండ్ల,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు గ్రామ సర్పంచ్ పుల్లూరు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హిందూ, ముస్లిం బాయ్ బాయ్ అని, మతసామరస్యాలకు ప్రతీకగా అందరు కలిసిమెలసి అన్నదమ్ముల్ల కలిసి ఉండాలని వారు అన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి విశాల దృక్పథంతో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మజీద్ అధ్యక్షుడు ఎండి సర్దార్, ఉపాధ్యక్షుడు జావిద్, ఎవడి గఫూర్, ఎండి రషీద్, ఖలీల్, మైనార్టీ సోదరులు, రమేష్, కురుమయ్యలు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న పవిత్ర రంజాన్‌మాసం..!

- కఠోర నియమాలతో ఉపవాసదీక్షలుంటున్న ముస్లింసోదరులు
- మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్‌విందులు
- ముస్లింసోదరులతో కిటకిటలాడుతున్న మజీద్‌లు
- 22 లేదా 23న రంజాన్ పండుగ

**దేవరకద్ర,ఎప్రిల్ 17 ప్రభాతవార్త:** జిల్లాలో ముస్లింసోదరుల పవిత్ర రంజాన్‌మాసం ముమ్మరంగా కొనసాగుతుతంది.గత నెల 23న రంజాన్‌మాసం ప్రారంభమైంది. అప ్పటి నుండి కఠోర నియమాలతో కూడిన ముస్లింసోదరుల ఉపవాసదీక్షలు కొనసాగుతున్నాయి. రంజాన్ మాసపు నెలవంక చంద్రుడు ఆకాశంలో కనిపించడంతో రంజాన్‌మాసపు ఉపవాసదీక్షలకు ముస్లింసోదరులు శ్రీకారం చుట్టారు. దీనికి గాను ముస్లింసోదరులు అన్ని ఏర్పాట్లు చేసుకొన్నారు. ఆకాశంలో నెలవంక చంద్రుడు కనిపించినప్పటినుండి ప్రారంభమయ్యె దీక్షలు మళ్ళీ ఆకాశంలో నెలవంక చంద్రుడు కనిపించే వరకు కొనసాగుతాయి.ఈ సందర్భంగా ముస్లింసోదరులు ఉపవాసదీక్షల చేపడుతున్న నేపథ్యంలో ప్రార్థనస్థలాలైన మజీద్‌లకు వెల్లవేసి,రంగులు వేసి సిద్ధం చేశారు. రంగురంగుల విధ్యుత్‌బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.మజీద్ ఆవరణలను శుభ్రం చేశారు.దీంతో ముస్లిం సోదరులతో మజీద్‌లు కిటకిటలాడుతున్నాయి.ఇంతవరకు 26 ఉపవాస దీక్షలు పూర్తయ్యాయి.

**ముమ్మరంగా ఇఫ్తార్‌విందులు..**

పవిత్ర రంజాన్‌మాసంలో ప్రతిరోజు ఒకరు చొప్పున ఉపవాస దీక్షలున్న ముస్లింసోదరులకు ఇఫ్తార్ విందులు ఇస్తున్నారు. కులమతాలకు అతీతంగా ఈ విందులు కొనసాగుతున్నాయి. దీంతో ఈ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. కొంతమంది తమ ఇళ్ళ వద్ద ఇఫ్తార్‌విందులు ఇస్తుండగా,మరికొంత మంది మజీద్‌లలో ఇస్తున్నారు. అయితే ప్రతి రోజు ఈ విందులు ఎవరు ఇవ్వాలన్న విషయంలో ఆయా గ్రామాలలో వి ందుల ఇచ్చే పేర్లతో తేదీలను ఖరారు.అట్టి తేదీలకు అనుగుణంగా ఇఫ్తార్ విందులు ఇస్తున్నారు.అలాగే ప్రతిరోజు రాత్రి మజీద్‌లలో తరావి నమాజ్‌లను చదువుతున్నారు.



దేవరకద్రలో ఇఫ్తార్ విందులో భోజనాలు చేస్తున్న ముస్లింసోదరులు(ఫైల్)



ముస్లింసోదరుడికి ఖజ్జూర పండు తినిపించి దీక్షను విరమింపజేస్తున్న దృశ్యం(ఫైల్)

**నేటి నుండి షబేఖధర్ జాగరణ రాత్రులు ప్రారంభం..**

రంజాన్ మాసం చివరాంకంలో(నెలలోని చివరి పదిరోజులలో) 3 రోజుల పాటు షబేఖధర్ జాగరణ రాత్రులు నిర్వహిస్తారు. ముస్లిం సోదరుల పవిత్ర గ్రంథం దివ్య ఖురాన్ ఆ రోజు అవతరించినందున ఈ జాగరణ రాత్రి నిర్వహిస్తారు. అయితే ఒక్కో ప్రాంతంలో ఒక్కోరోజు ఈ షబేఖధర్ జాగరణ రాత్రి నిర్వహిస్తారు. ఆ రోజు రాత్రంతా ముస్లింసోదరులు జాగరణ చేసి తమ యోగక్షేమాలకోసం ఆ దేవుడ్ని వేడుకొంటారు.

## ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి:డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**ఏప్రిల్ 25వ తేదీ నుంచి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ పరీక్షలన్ని సజావుగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా డీఈఓ గోవిందరాజులు అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో సీఎస్‌డీవోలు, స్టేషన్ కస్టోడియన్‌లతో సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని రెవెన్యూ డివిజన్ కేంద్రాలైన అచ్చంపేట, కొల్లాపూర్,కల్వకుర్తి కేంద్రాల్లో ఒక్కొ పరీక్ష కేంద్రంగా మొత్తం 4 పరీక్ష సెంటర్లను ఇంటర్మీడియట్‌కు కేటాయించడమైందని తెలిపారు. ఈ పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి మే 4వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతాయని తెలిపారు. ఓపెన్ పరీక్షల్లో నియమించబడినటువంటి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇన్విజిలెటర్లు ఎలాంటి మాల్ ప్రాక్టీసింగ్ సంఘటనలకు తావివ్వకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఓపెన్ పరీక్షలు కూడా రెగ్యులర్ పరీక్షలు మాదిరిగా యాక్ట్ 27వర్తిస్తుందని, ఎవరు కూడా పరీక్షా కేంద్రాల్లోకి చరవాణితో అనుమతించరాదని తెలిపారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్, డీఓలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ గోవిందరాజులు

## దుస్తులు పంపిణీ చేసిన ఎంపిపి,జడ్పీటిసి

**కోయిల్‌కొండ,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఎంపిపి శశికళ భీంరెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డిలు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులంతా రంజాన్ పండగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులంతా రంజాన్ పండగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.మండలంలోని అన్ని గ్రామాలలోని ముస్లింలందరికి దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్ బి. కృష్ణ, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల వైస్ ఎంపిపి బి. కృష్ణయ్య, తహసిల్దార్ ప్రేమ్‌రాజ్, మండల టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు నాజిమ్,మండల టిఆర్ఎస్ పార్టీ నేతలు అబ్దుల్ జాహిద్, కొత్లాబాద్ ఖాజాపాషా, మైముద్ పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపిపి

## 28వ వార్డులో పర్యటించిన మున్సిపల్ ఛైర్మన్..

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డును మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ పర్యటించి వార్డుల్లో సిసి రోడ్డు, డ్రైనేజీ త్రాగునీరు విద్యుత్ సమస్యలు తదితర సమస్యల గురించి కాలనీ వాసులను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కేశవ్ మాట్లాడుతూ వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ స్తంభాల మరమ్మతులు తదితర సమస్యలపై, పైప్‌లైన్ కొరకు తవ్విన గుంతలు ఉన్న వాటిని వెంటనే పూడ్చివేయాలన్నారు. డ్రైనేజీల వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటిని మరమ్మతు చేయడం మురుగు కాలువలు, చెత్త, చెదారం ఎప్పటికి అప్పుడు ఎక్కడ లేకుండా వార్డు చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జవాన్లను ఆదేశించడం జరిగిందన్నారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు ఛైర్మన్ కేశవ్ హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డిఇఏఈ లైన్‌మెన్ శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ ఛైర్మన్

## ఘనంగా పవన్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు..

**-దేవరకద్రలో రక్తదాన శిబిరం -అధిక సంఖ్యలో తరలివచ్చిన బిజేపి శ్రేణులు**



పవన్‌కుమార్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న నాయకులు



రక్తదాన చేస్తున్న పవన్‌కుమార్‌రెడ్డి

**దేవరకద్ర,ఎప్రిల్ 17 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం బీజేపి మహబూబ్‌నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటి వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వివిద ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు వంద మంది పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తమ రక్తాన్ని దానం చేశారు.పుట్టిన రోజు సందర్భంగా పవన్‌కుమార్‌రెడ్డి కూడ రక్తదానం చేశారు.పాలమూరు బ్లడ్‌బ్యాంక్(యూనిట్ ఆఫ్ శ్రీ గురుకృప సేవా ట్రస్ట్) ఈ రక్తాన్ని సేకరించింది. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు తదితరులు హాజరై పవన్‌కుమార్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది గజమాలలతో పవన్‌కుమార్‌రెడ్డికి సత్కరించారు.కొంత మంది పవన్‌కుమార్‌రెడ్డి దంపతులను కూడ గజమాలలతో సన్మానించారు. స్వీట్లు తినిపించారు. దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్రతో పాటు చిన్నచింతకుంట,కొత్తకోట,మదనాపూర్,అడ్డాకుల, భూత్‌పూర్, మూసాపేట మండలాలతో పాటు జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమానికి వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు యజ్ఞభూపాల్‌రెడ్డి,జితేందర్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి,కృష్ణంరాజు,నారాయణరెడ్డి,క్రాంతికుమార్‌రెడ్డి,శ్రీశైలంచారి,శ్రీనివాస్‌రెడ్డి, శివ,అనిల్‌కుమార్,అమరేందర్‌రెడ్డి,రాజు,వెంకటేశ్,నరేశ్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పార్టీ ఇన్‌చార్జి, ప్రభుత్వ విఫ్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

**కల్వకుర్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజులను సోమవారం కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. కల్వకుర్తి ప్రాంత అభివృద్ధిపై వారితో చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహేద్, బీఆర్ఎస్ నాయకులు కిశోర్‌రెడ్డి, మురళి, శరత్‌చంద్ర, పెద్దయ్య తదితరులు ఉన్నారు.



పట్నం మహేందర్‌రెడ్డి,గువ్వల బాలరాజులతో కల్వకుర్తి నేతలు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**బిజినపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన రమేష్ ఉదయం తన ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి భార్య శ్రావణికి ఔట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ కల్పనకు కృషి చేస్తానని, పిల్లల స్కూల్ ఫీజుల బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.



## నేడు మండల కేంద్రంలోని రైతు వేధికలో శిక్షణ...

**వెల్దండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో మంగళవారం ఎస్‌బీఎం ఫేజ్-2 శిక్షణ కార్యక్రమాన్ని 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఫేజ్-2 శిక్షణలో భాగంగా అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఎస్ఎలు, వీఓఎలకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఎస్ఎలు హజరు కావాలని సూచించారు.

## దేవరకద్ర ఎస్ఐకి సర్పంచ్ సన్మానం

**దేవరకద్ర,ఎప్రిల్ 17 ప్రభాతవార్త:** దేవరకద్రలో కొత్త ఎస్ఐగా పదవి భాద్యతలు చేపట్టిన జి.వెంకటేశ్‌కు సోమవారం దేవరకద్ర మండలం చౌదర్‌పల్లి సర్పంచ్ యుగేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలసి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు.



## ఏకలవ్య విద్యాలయంలో ప్రవేశానికి ధరఖాస్తు చేసుకొండి

**వెల్దండ,ఏప్రిల్17 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని గుండాల సమీపంలోని తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశం పొందే వారి నుంచి ధరఖాస్తులు స్వీకరి స్తున్నట్లు ప్రిన్సిపాల్ సరస్వతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీపీఎస్ విధానంలో 10నుంచి 13సంవత్సరాల వయస్సు కలిగిన వారు, వికలాంగులు అయితే 10 నుంచి 15 సంవత్సరాల వరకు, అర్బన్‌లో రూ.2లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షలకు ఆదాయం మించకుండా తల్లిదండ్రుల పేరిట సర్టిఫికెట్లను జతపర్చాలని, 7,8,9, 10వ తరగతుల్లో మిగిలిపోయిన సీట్లను భర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 20వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగులునాయక్

**వెల్దండ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన గొడుగు వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు బాల్ లక్ష్మయ్య, మాధవరెడ్డి, గణేష్, ధర్మనాయక్, బాబురావు, తిరుపతయ్య, వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



## గ్రామ గ్రామాన కొనసాగుతున్న ఐక్యత సేవలు



**వెల్దండ,ఏప్రిల్17 ప్రభాతవార్త:**గ్రామ గ్రామాన ఐక్యత ఫౌండేషన్ సేవలు విస్తృతంగా కొనసాగుతున్నాయని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి మండల పరిధిలోని శేరిఅప్పారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పడమటితాండ దేవాలయాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఇచ్చిన హామీలో భాగంగా సోమవారం ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రూ.50వేల విరాళాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులకు అందించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు పంతుల నాయక్, నాయకులు కొర్ర మణిపాల్, గోపాల్‌సింగ్, సోమ్లనాయక్, గోపి, సురేష్, కుమారస్వామి, రమేష్‌నాయక్, రాహుల్, జయరాం, శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందుతో సోదరభావం..!

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి - జడ్చర్లలోని ఆర్‌కే గార్డెన్‌లో ఇఫ్తార్ విందు**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొందు తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం జడ్చర్ల మండల కేంద్రంలోని ఆర్‌కే గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఉపవాస దీక్షలు చేస్తున్న వారికి పండ్లు తినిపించి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఉపవాస దీక్షలు చేస్తున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. వందలాది మంది ఇఫ్తార్ విందుకు తరలిరావడం సంతోషంగా ఉందని, అందరికీ ఎల్లప్పుడు అల్లా దీవెనలు ఉండాలని కోరుకున్నారు. హిందూ, ముస్లింల ఐక్యతకు తెలంగాణ ప్రతీక అని, కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండడం చాలా సంతోషమన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుశ్యంత్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బూర్ల వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అశోక్‌యాదవ్, మాజీ సర్పంచ్ బుక్కా వెంకటేశం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వంశీరెడ్డి, నాయకులు సర్ఫరాజ్‌ఖాన్, నరసింహయాదవ్, అనుప కృష్ణయ్య, టీవీ గౌడ్ పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న అనిరుధ్‌రెడ్డి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న అనిరుధ్‌రెడ్డి

## టిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పురస్కారాలు

**పురస్కారాలు అందుకున్న సిఐ సీతయ్య కూతురు అన్విత**

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మక్తల్ సిఐ సీతయ్య కూతురు అన్వితకు టిఎన్ఆర్ ఫౌండేషన్ అధినేత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ సేవా పురస్కారాలు అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. హైదరాబాద్‌లోని రవింద్ర భారతి మిని ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం జరిగింది. కరోనా సమయంలో సేవలను గుర్తించి వృత్తిరిత్యా వారి వారి వృత్తులలో ఉన్నవారు ప్రజలకు చేసే సేవలను గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా టిఎన్ఆర్ ఫౌండేషన్ జాతీయ సేవా పురస్కారాలను ఇచ్చి వారిని ఘనంగా సన్మానించింది. ఈ సేవా పురస్కారాలు తండ్రి కూతుర్లను వరించడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. సిఐ సీతయ్య మాట్లాడుతూ వృత్తిరిత్యా పోలీసు అయినా కూడా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో స్వలాభం వీడి తనకు తోచినంత పేద ప్రజలకు సేవ చేస్తున్నానని ఈ అవార్డు ఇచ్చిన ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.మక్తల్‌నియోజకవర్గంలో సిఐగా పనిచేస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న సిఐ సీతయ్యను ప్రజలు ప్రముఖులు రాజకీయ నాయకులు అభినందించారు.



పురస్కారాలు అందుకుంటున్న దృశ్యం

## రాష్ట్ర ఒలంపియాడ్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

**అవార్డులు అందజేసిన సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ**

**తెల్కపల్లి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన శాంతినికేతన్ విద్యార్థులు అత్యుత ప్రతిభచాటి సివి రామన్ రాష్ట్ర ఒలంపియాడ్‌లో జిల్లాస్థాయి మొదటి, రెండవ ర్యాంకులను సాధించిన విద్యార్థులకు సోమవారం హైదరాబాద్ రవింద్ర భారతిలో జరిగిన సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డులను సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ, ప్రముఖ సినీ హీరో పుస్తక రచయిత అడవి బాపిరాజు మనవడు అయిన అడవిశేషులు అవార్డులను అందజేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ సురేంద్రరావు సోమవారం తెలిపారు. 9వ తరగతికి చెందిన శ్రీవర్షిణి జిల్లాస్థాయి మొదటిర్యాంకు, ఎనిమిదో తరగతికి చెందిన ప్రపుణ్య జిల్లాస్థాయి రెండు ర్యాంకులు కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు. ర్యాంకులు సాధించి అవార్డులను అందుకున్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సురేందర్‌రావు, డైరెక్టర్ బాలమణి బచ్చన్న, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.




## బీజేపీ కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుతుంది..

**రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి..**

**కొత్తకోట,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గానికి కొత్తగా మూడు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూర య్యయని ఎమ్మెల్యే ఆల వెంకటేష్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని క్యూఆర్ ఫంక్షన్‌హాల్‌లో ముస్లింలకు రంజాన్ తోఫా, ఇఫ్తార విందును ఇచ్చారు. ఈ సందర్భంగా విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబందించిన మూడు సబ్ స్టేషన్లకు రూ.7.74కోట్లతో సబ్ స్టేషన్లు మంజూరు కాగా మదనాపురం మండలంలోని అజ్జకొల్లులో సబ్‌స్టేషన్ రూ.2.61కోట్లు, దేవరకద్ర నార్లోనికుంట సబ్‌స్టేషన్ కు రూ.2.43కోట్లు అదే మండలంలోని కోయిల్‌సాగర్ కు రూ.2.70కోట్లు మూడు సబ్ స్టేషన్ లు మంజూరయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి రూ.248కోట్లు ఖర్చు చేశామన్నారు. బీజేపీ నాయకులు కులాల మధ్య చిచ్చుపెట్టి విద్వేశాలు రెచ్చగొడుతున్నారని, ఎన్నికలు వస్తే బీజేపీ నీతి వాఖ్యలు చెప్పడం అలవాటుగా మారిందని అన్నారు. పేదలు సంతోషంగా ఉండాలని కేసీఆర్ రంజాన్ తోఫా అందిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండి పేదల సంక్షేమమం కోసం ఏనాడు పాటుపడలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సెన్ సుకేషిని, ఎంపీపీ గుంత మౌనిక, వైస్ చైర్‌పర్సెన్ జయమ్మ, సింగిల్‌విండో చైర్మెన్ వాసుదేవా రెడ్డి, కౌన్సిలర్ ఖాజమైనుద్దీన్, రాములు యాదవ్, కొండా రెడ్డి, పద్మ అయ్యన్న, తదితరులు పాల్గొన్నారు.



## చెరువులో పడి వ్యక్తి మృతి..

**దేవరకద్ర,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** దేవరకద్రలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. బలుసుపల్లిలో ఈ విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేష్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బల్సుపల్లి గ్రామానికి చెందిన లాల్‌కోట నారాయణ (65) అనే వ్యక్తి ఈనెల 16న గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్దకు పశువులకు నీళ్ల తాపడానికి వెళ్లాడు. అయితే మూర్ఛవ్యాధి ఉన్న కారణంగా నారాయణ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. అయితే మృతుడి భార్య అనసూయ ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.



## పాము కాటుతో ఎద్దు మృతి

**మక్తల్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తిరుపతి అనే వ్యక్తికి చెందిన ఎద్దును అర్ధరాత్రి పాముకాటు వేసింది. ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు వైద్యాధికారులకు సమాచారం ఇవ్వగా వారు సకాలంలో రాలేదు. చివరికి ఆ ఎద్దు సాయంత్రం చనిపోయింది. సకాలంలో వైద్యులు స్పందించి ఉంటే తమ ఎద్దు బతికేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మూగజీవాలకు ఎప్పుడు ఆపద వచ్చినా తమ గ్రామానికి వైద్యులు సకాలంలో రారని, దానివల్ల తమ తీవ్రంగా నష్టపోతున్నామని,మరణించిన ఎద్దు విలువ సుమారు 75 వేల రూపాయలని, ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

**మక్తల్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కూరగాయల మార్కెట్, గ్రామ పంచాయతీ భవన శంకుస్థాపన, గ్రంథాలయం, రూ. 28 లక్షలతో నిర్మిస్తున్న కాజ్‌వే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనుల ప్రారంభోత్సవం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దళితులకు మూడు ఎకరాల భూముల లబ్దిదారులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మతో కలిసి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం 2014లో వచ్చిన తర్వాత దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమిని అందించడం జరిగిందని, ఎంపిక చేసిన దళితులకు సోమవారం పట్టా పాస్ బుక్కులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పల్లెలు పట్టణాలుగా మారుతున్నాయని తెలంగాణ ఏర్పాటైనప్పటి నుండి గ్రామాలలో ఉండే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఉద్దేశంతో పల్లెలను సీఎం అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. పల్లెలు పట్టణాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేటట్లు చర్యలు తీసుకుంటున్నారన్నారు. భారతదేశంలో ఎక్కడ లేని పథకాలు మన తెలంగాణలో కెసిఆర్ ప్రవేశపెట్టారన్నారు. దేశానికి ధాన్యం సరఫరా చేసే స్థాయికి తెలంగాణ చేరిందన్నారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత పల్లెలు సైతం అభివృద్ధి చెందాయని అన్నారు. తెలంగాణలోని ప్రతి దళితుడు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

కిష్టాపూర్ గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత దళితులకు 2014లో దాదాపు 50మందికి 150 ఎకరాలలో 50మందికి 3 ఎకరాల చొప్పున పట్టాపాస్‌బుక్కులు అందించడం చాలా అభినందనీయమన్నారు. గ్రామంలో ఉన్న దళిత కుటుంబాలకు 150 ఎకరాలలో వారు చదును చేసుకుని, ఇరుగుపొరుగు వారితో ఇబ్బందులు లేకుండా రోడ్డు, పొలాలకు వెళ్లడానికి రోడ్డు సదుపాయం కల్పిస్తూ పట్టా పాస్‌బుక్‌లు అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్లాట్‌లు ఉన్న వారికి గృహలక్ష్మి పథకం కింద ఇండ్ల నిర్మాణానికై 3 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.దళితబంధు పథకానికి ఇంటింటికి తిరిగి అర్హులైన వారికి దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.



కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు, నాయకులు

దళితులకు గౌరవం కల్పించిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమన్నారు. తెలంగాణ సచివాలయానికి బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. సచివాలయం పక్కనే 125 ఫీట్ల ఎత్తున విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గ్రామంలో ఉన్న యువకులు చదువులో రాణించాలని జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం సందర్భంగా కిష్టాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో అన్నారు. గ్రామాలలో మన ఊరు మనబడి పనులు పూర్తయిన సందర్భంగా వంటశాలను, గ్రంథాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ, గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, విద్యాశాఖ అధికారి లియాఖత్ అలీ, జడ్పీటిసి విమలబాయి,మార్కెట్ కమిటి జ్యోతి, ఎంపిపి తహసిల్దార్ నాగలక్ష్మి, ఎంపిడిఓ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఆధార్ నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి...

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** జిల్లాలో ఆధార్ నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదార్ తీసుకోవాలని ఆధార్ తీసుకొని 10 సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా ఆధార్ అప్డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ లెవెల్ ఆదార్ మానిటరింగ్ కమిటీ మీసేవ సెంటర్ల ఆపరేటర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆధార్ కార్డు పొంది 10 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు తమ కార్డు ని పూర్తి వివరాలతో నవీకరించుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికి ఆదార్ కార్డు ఉండాలని పేరుతో మార్పులు చేయాలన్న, పుట్టిన తేదీ మార్చాలన్న జెండర్ తప్పుగా నమోదైతే మార్చకోవాలని అందుకు అధికారులు అందరికి ఆదార్ నవీకరణపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఆదార్ కార్డు పేరుతో చేసే మార్పుల ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు యూఐడీఏఐ జారి చేసిన ఆదేశాలను ఆధార్ కేంద్రాల వారు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఆధార్ కార్డులో సవరణలు చేసుకునే వారి వయస్సును బట్టి మూడు కేటగిరీలుగా విభజించారని, 0-5 సంవత్సరాల పిల్లలకు మొదటి క్యాటగిరి, 18 సంవత్సరాల లోపు వారిని రెండో క్యాటగిరి, 18 సంవత్సరాలు పైబడిన వారిని మూడో క్యాటగిరీగా చేసారని, మూడు రకాల దరఖాస్తు పత్రాలను పెట్టారని తెలిపారు. ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం ధరల పట్టికను తెలుగులో డిస్ప్లేలో ఉండాలని, ఆధార్ నమోదు కోసం బర్త్ సర్టిఫికేట్, పాన్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ బ్యాంకు పాస్ పుస్తకం ఏదైనా ఐడీ ప్రూఫ్ తో అప్డేట్ చేసుకోవాలని, మొబైల్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని, మున్సిపల్ కమీషనర్, తహసిల్దార్ జారీ చేసిన గుర్తింపు పత్రాలను చూపాలని, ఆధార్ పై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఉంటే వనపర్తి జిల్లాగా మార్చుకోవాలని సూచించారు. తహసిల్దార్ చెక్ లిస్టు ప్రకారం ఆధార్ సెంటర్స్ తనిఖీ చేయాలని, ఫేక్ డాక్యుమెంట్స్ ఉంటే క్రిమినల్ కేసులు బుక్ చేస్తాం అని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి వెరిఫికేషన్ చేయలని, ఆధార్ సెంటర్ వాళ్లు ఆదివారం కూడా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, ఆధార్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లా అధికారులు, మీసేవ ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2లక్షల రుణమాఫీ..!

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ -అడవిఅజిలాపూర్‌లో హాథ్ సే హాథ్ జోడో యాత్ర**

**దేవరకద్ర,ఎప్రిల్ 17 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫి చేస్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ అన్నారు. దేవరకద్ర మండలం అడవిఅజిలాపూర్‌లో సోమవారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ప్రసంగించారు. 2024 లో కాంగ్రెస్ తప్పక అధికారంలోకి వస్తుందన్నారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంబడే రైతులు పండించిన అన్ని పంటలకు ముందుగానే మద్దతు ధర నిర్ణయించి రైతుల నుంచి ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేస్తుందన్నారు.వరికి రూ.2500 మద్దతు ధర ఇస్తామన్నారు.అలాగే ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి పేరుతో రూ.5లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు.రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ.15వేలు,భూమి లేని ఉపాధిహామి కూలీలకు ఏడాదికి రూ.12వేలు అందజేస్తామన్నారు.ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపుతామన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధే తప్ప బీఆర్ఎస్ అధికారంలోనికి జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు.తెలంగాణ ప్రజల అకాక్ష నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.

**యాత్రకు ఘనస్వాగతం..** ఈ సందర్భంగా గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమానికి మంచి స్పందన లబించింది. గడపగడపకు తిరిగి ప్రదీప్‌కుమార్‌గౌడ్ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.గ్రామ సమస్యలను గ్రామస్థులు ఆయనకు వివరించారు.యాత్రకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు.బోడ్డెమ్మలు వేసి పాటలు పాడి హుషారేకెత్తించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబిసి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్,మండల పార్టీ అధ్యక్షుడు కుర్వ రాందాసు,టీపీసీసీ ఒబిసి ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు,నాయకులు నర్వశ్రీనివాస్‌రెడ్డి,వెంకటేశ్,గోపాల్,వెంకటయ్య,నాగిరెడ్డి,రాజేందర్,మాజీ సర్పంచ్ చిన్నయ్య,సత్యంగౌడ్,అరవింద్ చారి,శ్రీనివాస్,రాఘవేంద్రగౌడ్,చెన్నకేశవులు,ప్రదీప్‌గౌడ్,దినేశ్‌చారి,లక్ష్మప్పగౌడ్,బన్ని,కురుమూర్తి,నరేశ్,సత్యం,మాసన్న,అప్పంపల్లి చందులతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



అడవిఅజిలాపూర్‌లో ప్రసంగిస్తున్న ప్రదీప్‌కుమార్‌గౌడ్

## చాకల్‌పల్లిలో విద్యుత్ ప్రమాదం..

**ట్రాన్స్ఫార్మర్ రిపేరు చేస్తుండగా రైతు వజ్రా రెడ్డికి తీవ్ర గాయాలు.**

**ప్రమాదానికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం..**

**కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్న రైతు కుటుంబ సభ్యులు..**

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** వనపరినత జిల్లా గోపాల్‌పేట మండలం చాకల్‌పల్లిలో ఈనెల 15వ తేదీన సాయంత్రం 5గంటలకు విద్యుత్ ప్రమాదం చోటుచేసుకుంది. బాధితుడైన రైతు ఎం. వజ్రారెడ్డి కుటుంబ సభ్యుల సమాచారం మేరకు వివరాలు ఇలా రైతు వజ్రా రెడ్డి తన వ్యవసాయ పొలంలో గ్రామ రైతులతో కలిసి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేస్తుండగా అదే సమయంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యుత్ సరఫరా చేయడంతో విద్యుత్ షాక్ తగిలి తమ తండ్రి వజ్రారెడ్డి అక్కడే కిందపడిపోయాడని, రైతు వజ్రా రెడ్డి కూతురు శివాని తెలిపారు. మరో ఇద్దరు రైతులు కూడా స్వల్పంగా ఈ ప్రమాదంలో గాయపడ్డారని, గాయపడిన రైతు వజ్రారెడ్డి కుడి చేయి, ఎడమ కాలు పెద్దమొత్తంలో కాలిపోవడంతో అతన్ని హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రికి వైద్య చికిత్స నిమిత్తం తరలించగా డాక్టర్లు తన తండ్రి వజ్రారెడ్డి కుడి చేయి తీసివేయాలని చెప్తున్నారని ఆమె తెలిపారు. ఈ విద్యుత్ ప్రమాదానికి కారణమైన విద్యుత్ శాఖ వారే కారణమని గత వారం రోజుల నుండి విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నప్పటికి విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులే ట్రాన్స్ఫర్మర్ ను ఏర్పాటు చేసుకుంటుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని సమయానికి విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫర్మన్ ఏర్పాటు చేయకపోవడం వల్ల గత 10రోజుల నుండి వరిపంటలు ఎండిపోతున్నాయని, ఆమె తెలిపారు. రైతులే ట్రాక్టర్లో వనపర్తి కి ట్రాన్స్ఫర్మన్ తీసుకొచ్చి ట్రాన్స్ఫర్మర్ రిపేరు చేయించుకొని తీసుకెళ్లి అమర్చుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని ఇందుకు కారణమైన విద్యుత్ శాఖ డీఈ, ఏఈ లపై చర్యలు తీసుకోవాలని తన తండ్రి వజ్రారెడ్డి వైద్య పరంగా, తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని బాదితుని కూతురు ఎం.శివానీ గోపాల్‌పేట పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు ఎం.వజ్రారెడ్డి

## పేద ప్రజలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం వరం లాంటిది

**అలంపూర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే అబ్రహాం**

**అలంపూర్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** ఉండవల్లి మండల పరిధిలోని గ్రామాల వారికి 66 మంది లబ్దిదారులకు 6,607,656 లక్షల రూపాయల చెక్కులను మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల కుటుంబాల్లో సంతోషం నింపేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తోందని. అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహాం అన్నారు. సంక్షేమ పథకాలకు ఎలాంటి దోకాలేకుండా సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నోసంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు, కూలీలు, వ్యవసాయ కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆసరా పింఛన్లు కూడా అందిస్తుందన్నారు. ప్రభుత్వ అంతిమ లక్ష్యం ప్రజా సంక్షేమమేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండలస్థాయి ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, బయారెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం గట్లకానాపురం గ్రామానికి చెందిన టీఎంఆర్ యువసేన నాయకులు పిడుగు మహేష్ కూతురు శ్రీనిధి 7వ పుట్టినరోజు వేడుకల్లో ఎంపీపీ మేఘారెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు పెద్దమందడి సింగిల్‌విండో మాజీ చైర్మెన్ ఐ.సత్యరెడ్డి, వెల్టూరు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అమ్మపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, మనిగిళ్ల సర్పంచ్ సరిత తిరుపతి రెడ్డి, చిలుకటోనిపల్లి రేషన్ డీలర్, శ్రీనివాస్ టైలర్ రవి, శేఖర్, రాఘవేందర్ రెడ్డి, వివేక్, గ్రామ ఎంపీటీసీ బ్యంగి దామోదర్, మాజీ సర్పంచ్ చింతకాయల వెంకటేష్, పులిందర్ రెడ్డి, చుక్క దామోదర్, గ్రామానికి చెందిన టీఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక సర్పంచ్ కోట్ల వెంకటేష్, ఎంపీటీసీ దామోదర్..

**పెద్దమందడి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడంతో సోమవారం మండల పరిధిలోని గట్లకానాపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ కోట్ల వెంకటేష్, ఎంపీటీసీ దామోదర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారు ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శితో పాటు గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం వరం లాంటిది..

**ఎమ్మెల్యే డా.వి.ఎం. అబ్రహాం..**

**ఉండవెల్లి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాల 66మంది లబ్ధిదారులకు రూ.6,607,656 లక్షల చెక్కులను వండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా.వి.ఎం.అబ్రహం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కుటుంబాల్లో సంతోషం నింపేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాలకు ఎలాంటి దోకా లేకుండా అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలు, కూలీలు, వ్యవసాయ కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆసరా పెన్షన్లు కూడా అందిస్తుందని అన్నారు. ప్రభుత్వ అంతిమ లక్ష్యం ప్రజా సంక్షేమమేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు..

**ఇఫ్తార్ విందు ఇచ్చిన పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి..**

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీక గా ఇఫ్తార్ విందులు నిర్వహిస్తారని పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం పెబ్బేరు మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు ఆయన ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి లతో కలిసి ఆయన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మేఘారెడ్డికి, ముస్లిం, మైనార్టీ సోదరులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంధం రాజశేఖర్, వనపర్తి కౌన్సిలర్ బ్రహ్మాచారి, ఎల్.సతీష్ కుమార్, వెల్టూరు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మనిగిళ్ల తిరుపతి రెడ్డి, ఏదుట్ల జైపాల్ రెడ్డి, జగత్పల్లి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మణ్యంకొండ యాదవ్, టీఎంఆర్ యువసేన నాయకులు నందిపేట తిరుపతయ్య యాదవ్, వాకిటి బాలరాజు, మైపాల్ తదితరులు ఉన్నారు.

